# ఆర్తి

-కోపూరి పుష్పాదేవి

సెలవులు వస్తే చాలు, రవికి ఇంట్లో కాలు నిలువదు. ఏదో ఒక ఊరికి బయలుదేరుతాడు. అలాగే ఈసారీ ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రానికి ప్రయాణం కట్టాడు తమ్ముడు హరితో.

ప్రత్యేక ఉత్సవాల సందర్భంగా ఆ క్షేత్రం భక్తులతో కిటకిట లాడుతోంది. వివిధ ప్రాంతాల ప్రజలు, అనేక సంస్కృతుల సమ్మేళనంతో సందడి సందడిగా వీధులు కళకళ లాడుతున్నాయి.

మెడలో కెమేరా, చేతిలో పెన్నూ, ప్యాడులతో రవి అక్కడ ఉన్న ఒక కుటుంబం దగ్గరకు వచ్చాడు.

"నమస్కారం" అన్నాడు ఫ్యామిలీ పెద్దతో రవి.

ఆయన ప్రతి నమస్కారం చేశారు.

"సార్, నా పేరు రవి. నేను భక్తిప్రభ అనే పత్రిక రిపోర్టరును. మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుదామని వచ్చాను..." అన్నాడు. ఆ కుటుంబం వారు ధనికుల్లా ఉన్నారు. ఫ్యాషన్ పెరేడ్‌కు వచ్చినట్లు ఉన్నది వారి అలంకారం.

"అడగండి, నాకు తెలిసినంత వరకు చెబుతాను" అన్నారు ఆయన సంతోషంగా.

"మీది ఏ ఊరు? ఏం చేస్తుంటారు...? ఇక్కడికి ఎప్పుడు వచ్చారు? ఇలా రావడం ఇదే మొదటిసారా లేక చాలాసార్లు వచ్చారా...? అసలెందుకు వచ్చారు...?" అన్ని ప్రశ్నలూ ఒకేసారి అడిగాడు రవి.

మాది విజయవాడ. నేను క్లాత్ బిజినెస్ చేస్తుంటాను. ఇలా ప్రతి సంవత్సరం ఫ్యామిలీతో కలిసి ఇక్కడకు రావడం, వచ్చినప్పుడల్లా మూడు రోజులు ఉండటం మాకు అలవాటు. నేను ఒక్కడినే కూడా అప్పుడప్పుడు వస్తుంటాను. ఇక మీరు చివరిగా అడిగారు, ఎందుకు వస్తారని...? నాకు నవ్వు వస్తోంది. ఇక్కడికి ఎందుకు వస్తారు ఎవరైనా...? ఆ స్వామిని దర్శించుకుంటే చేసిన పాపాలు పోతాయని..." అన్నారు ఆయన.

"బాగా చెప్పారు. ఎందుకు వచ్చారూ అట... గొప్ప ప్రశ్న వేశాననుకుంటున్నాడు మహానుభావుడు..." ఆ ఇంటి కోడలూ, కూతురూ కాబోలు ప్రక్కకు తిరిగి నవ్వుకున్నారు.

రవి అదేమీ పట్టించుకోలేదు.

"సరే..., స్వామి దర్శనంతో చేసిన పాపాలు పోయాయి. తిరిగి వెళ్ళాక మళ్ళీ చెయ్యకుండా ఉంటారా...?"

"అలా ఎలా కుదురుతుంది బాబూ, ఈ పాడు ప్రపంచంలో, బ్రతకాలి కనుక, తెలిసి కొన్నీ, తెలియక కొన్నీ చెయ్యక తప్పదుగా నాయనా..." దీర్ఘం తీసింది ఆ ఇంటి ఇల్లాలు.

"థాంక్యూ" అంటూ రవి ముందుకు వెళ్ళాడు. మరికొంత మందిని కూడా అవే ప్రశ్నలు అడిగాడు.

"పరీక్షలు పాస్ కావాలని కోరుకునేందుకు వచ్చాం..." అన్నారు విద్యార్థులు. ముందు గడపబోయే జీవితం కలతలు, కష్టాలూ లేకుండా ధన ధాన్యాలతో కలకాలం చల్లగా సాగాలని ప్రార్థించడానికి వచ్చాం.." అన్నారు క్రొత్త దంపతులు. మనశ్శాంతి కోసం వచ్చామన్నారు ఒకరిద్దరు. అలవాటు ప్రకారం వచ్చామన్నారు మరికొందరు.

"అదేం బాబూ అలా అడిగావు... ఆ దేవదేవుణ్ణి

## కీర్తి శేష చిత్రం

తెల్లవారడం పాపం! / ఆడవాసన తగిలిన
చూపులు చురకత్తులౌతాయి.
మృగాన్ని మేలుకొలిపి / తలారిని చేస్తాయి.
ఆడదాని నిస్సహాయతను
క్షణికావేశంతో భాగిస్తే
విచక్షణను హత్యచేసి-
అత్యాచారం శేషమౌతుంది.
భాగఫలంగా
ఛిద్రమైన మానం
ముళ్ళ కంపల్లోనో,
మురికి గుంటల్లోనో
జీవచ్ఛవమై
మూలుగుతుంటుంది.
పునరావృత చరిత్రను / ఉరితీయడమే
మరణశాసనం చేస్తూ / చిత్రకారుడు గీయని
కీర్తిశేష చిత్రంగా మిగులుతూ..

-కొత్తపల్లి ఉదయబాబు

చూసి, తరించాలనే కదా ప్రతివారూ కోరుకునేది. మానవ జన్మకు అంతకన్నా ముక్తి ఏముంటుంది...? ఎదురు ప్రశ్న వేశారు చదువూ, సంస్కారం ఉన్నట్లు కనిపిస్తున్న ఒక పెద్దమనిషి.

"అసలు భక్తి అంటే ఏమిటి...? భక్తుని లక్షణాలేమిటి....?" మళ్ళీ అడిగాడు రవి ఆయన ప్రశాంతంగా కనిపించడంతో. వాళ్ళు ఖాళీగా ఉన్న ఒక అరుగు మీద కూర్చున్నారు.

"సృష్టి, స్థితి, లయకారుడు ఆ భగవంతుడే. మనం కేవలం నిమిత్త మాత్రులం. 'సర్వం ఆ పరమాత్మే' అని భావించి, మన ధర్మాలను మనం సక్రమంగా నెరవేర్చి, మన కష్టసుఖాలను కూడా ఆ పరంధాముడికే అప్పగించి, నిర్వికారంగా, నిర్భీతితో బ్రతకడమే భక్తి అంటే..., ఇక భక్తుని లక్షణాలంటావా... సత్యం, ధర్మం, న్యాయం, అహింస, పరోపకారం, ఆవేశాన్ని, కోరికలను అదుపులో పెట్టుకోవడం మొదలైనవి."

"సార్, మరి ఇప్పుడు భక్తులు విపరీతంగా పెరుగుతున్నారు కదా... ఏ పుణ్యక్షేత్రం చూసినా జనంతో కిటకిటలాడుతున్నది. మరి లోకంలో నేరాలూ, ఘోరాలూ కూడా చాలా చాలా పెరుగుతున్నాయి. ప్రతి రోజూ దర్శనమిస్తుంటాయి. ప్రపంచంలో ఇన్ని కోట్ల మంది భక్తులలో "నేను ఆ దేవుడు ప్రబోధించినట్లు న్యాయంగా, ధర్మంగా జీవిస్తున్నాను..." అని ధైర్యంగా గుండెమీద చెయ్యి వేసుకుని చెప్పగలిగిన వాళ్ళు ఎంతమంది...?" "ఒక అక్రమంలో లక్షలు సంపాదించి, అందులో కొన్ని వేలు దేవుడి హుండీలో వేస్తే చేసిన పాపం పోతుందా...? జ్ఞానులు ఉపదేశిస్తున్న సత్యాలను, ధర్మాలను ఈ చెవితో విని, ఆ చెవితో వదిలేస్తే ఫలితమొస్తుందా...?" ఆవేశంగా అడిగాడు రవి.

"ఎందుకు బాబూ అంత ఆవేశం...? శాంతించు... అన్నారు పెద్దమనిషి నవ్వుతూ.

"ఆవేశం కాదండి... ఇప్పుడు చూడండి, చాలా మంది అయ్యప్ప దీక్ష, భవానీ దీక్ష, హనుమద్దీక్ష, శివ దీక్ష అంటూ రకరకాల దీక్షలు స్వీకరిస్తున్నారు. చాలా సంతోషం. కానీ, వారు ఆ దీక్షా కాలంలో అయినా అబద్ధం ఆడకుండా, న్యాయంగా, ధర్మంగా జీవించగలుగుతున్నారా...? లేదు. దీక్షాకాలం ముగియగానే మళ్ళీ పాత వ్యసనాల్లో కూరుకు పోతున్నారు. మా బంధువు ఒకాయన దాదాపు పది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం అయ్యప్ప దీక్ష తీసుకుంటూనే ఉన్నాడు. తనకున్న వ్యసనాలను కొనసాగిస్తూ అక్రమంగా కోట్లు సంపాదిస్తూనే ఉన్నాడు. అంటే నా అభిప్రాయం దీక్షలు తీసుకోకూడదని కాదు. ఆ దీక్షల పరమార్థం గ్రహించడం లేదని. మన జీవన విధానాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవడానికే గదా దీక్షలు. దీక్షలో ఉన్నప్పుడు పాటించిన నియమ నిష్టలు తరువాత కూడా పాటించడం సాధన చెయ్యాలి గదా..." అన్నాడు రవి.

"కొన్నాళ్ళయినా అప్పులవారి బాధ తప్పించుకో వచ్చన్న ఉద్దేశ్యంతో దీక్షలు పుచ్చుకునే వారూ ఉన్నారు..." అన్నాడు హరి.

"అవును నిజమే... మంచి కోసం పెట్టిన ప్రతి పనినీ దుర్వినియోగం చెయ్యడంలో మనవాళ్ళు సిద్ధ

## నానీలు

అరవై వసంతాల
తరంగ ధైర్యాల
కలబోత-
బాపు-రమణ

శ్రీరాముడు-విశ్వనాథకు
కల్పవృక్షం!
రంగనాయకమ్మకు
విషవృక్షం!

పెద్దముల్లుతో
పరిగెడుతూ
రౌండ్ ది క్లాక్
ఎట్ యువర్ సర్వీస్!

ఇంద్ర భవనం ఇల్లు
అప్సరస ఆలి!
అనుభూతించలేని-
ఐటి కూలీ!!

ఫిబ్రవరి 14-ప్రేమ
మార్కెట్ మంత్రం!
ప్రమోటర్లు-
ఆర్చీస్-ఫ్లోరా-ఫౌనా!

నరనరాన
జాత్యహంకారం
బిగ్ బ్రదర్ షోలో
గుడీ-సెల్ఫ్ గోల్!

– ఆర్. ఎస్. అయ్యగారి

హస్తులు. మొన్న తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన సామూహిక వివాహాల్లో కొందరు అదే పని చేశారు" అన్నారు ఆయన.

"సార్ క్షమించాలి. చిన్న అబద్ధం ఆడాను. నేను ఏ పత్రిక రిపోర్టరునూ కాను. ఇంజనీరింగ్ స్టూడెంట్‌ను. మా తమ్ముడు డిగ్రీ చదువుతున్నాడు. భక్తి గురించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలనిపించింది. నా ఆలోచనలు మీతో పంచుకోవాలనిపించింది. మీకేమయినా అభ్యంతరమా సార్..." అడిగాడు రవి.

"ఫర్వాలేదు నాయనా, అభ్యంతరం ఏం లేదు. ఆలోచన అంటే తోచింది. మనవాళ్ళకు లేనిదే ఆ ఆలోచన. నిజానికి ఆ దేముడు కోరేది అష్టోత్తరాలూ, సహస్రాలూ కాదు. గంటల తరబడి పూజలూ, కొబ్బరి కాయలూ కాదు. దేమునికి ప్రీతిపాత్రమయినది మన సత్‌ప్రవర్తన. అదే ముక్తిదాయకమూ, మోక్షదాయకమూ కూడా. భక్తి ఉండొచ్చు. మూర్ఖ భక్తి ఉండకూడదు. కానీ, చాలామంది రెండో దానినే ఆచరిస్తున్నారు."

"గొప్ప సత్యం చెప్పారు సార్. లంచాలు పుచ్చుకుంటూ, భగవద్గీతను రోజుకు పాతికసార్లు పారాయణం చేశాము. ఇక మనకు తిరుగులేదు..." అని చాలా మంది మురిసిపోతుంటారు. ఇంకా ఘోరం చూడండి. చదువుకున్న వారు కూడా దొంగస్వాముల్ని, బాబాలనూ నమ్మి వారికి పాదాభివందనాలు చేస్తూ కాలాన్ని, ధనాన్ని నష్టపోతున్న వారు ఎందరు లేరు...? మాకు తెలిసి లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్న ఒకామె, వాళ్ళ ఇంట్లో విలువయిన వస్తువు పోతే అంజనంలో చూసి చెప్పేవాళ్ళున్నారని, ప్రశ్న చెప్పేవాళ్ళున్నారని తిరుగుతూ మరింత డబ్బు నాశనం చేసుకున్నది. అంతే కాదు, జనంలో ఈ రోజుల్లో వేలంవెర్రి బాగా పెరిగింది. ముస్లింల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో పర్వదినంలో ప్రతి సంవత్సరం అక్కడ త్రొక్కిసలాటలో వందల మంది చనిపోతుంటారు. పోయినవాడు ఎంతో పుణ్యం చేసుకుని, ఆ పవిత్ర స్థలంలో మరణించాడని తృప్తిపడతారే గానీ, తరువాత అతని భార్యా బిడ్డల గతేమిటని ఆలోచించరు. ఇంకా చూడండి... మన రాష్ట్రంలో కర్నూలు జిల్లా దేవరగట్టు అనే గ్రామంలో మహామరిదేశ్వరుడి ఉత్సవాల సమయంలో రెండు గ్రామాల వారు ఇరుపక్షాలుగా చేరి, పెద్ద పెద్ద కర్రలకు చివర ఇనుప తీగలు చుట్టి, ఒకరి తలపై మరొకరు బాదుకుంటూ కర్రల యుద్ధం చేస్తారట. ఆ యుద్ధంలో ఏ ఊరివారు గెలిస్తే ఆ మహామరిదేశ్వరుడిని ఆ సంవత్సరం వారి గ్రామం తీసుకువెళ్ళవచ్చట. ఈ యుద్ధంలో ఎంతో మందికి తలలు పగులుతాయి. ప్రాణనష్టం కూడా జరుగుతుంది. అందువల్ల ఈ సంప్రదాయాన్ని మార్చుకొమ్మని ఎంతమంది అధికారులు చెప్పినా, వారు వినరు. అందుకని పోలీసులు వైద్యులను సిద్ధంగా ఉంచి, కళ్ళ ఎదురుగా ఇంత అకృత్యం జరుగుతున్నా వారు మౌనం వహిస్తుంటారు.

"అవునయ్యా... జనంలో అవిద్యా, అజ్ఞానం వల్ల పూర్వం చేతబడి అనీ, బాణామతి అనీ లేనిపోనివి ఊహించుకుని ఎన్నో అవస్థలను కొనితెచ్చుకునేవారు."

"నిజమేనండీ... అప్పుడు అవిద్య, అజ్ఞానం అన్నారు. ఇప్పుడు మనవారు విద్యావంతులయ్యారు. విజ్ఞానధనులయ్యారు. ఏం లాభమండీ... వినాయక నిమజ్జనం అంటూ బంగారం వంటి నదులూ, చెరువులూ నాశనం చెయ్యడం, వాస్తు బాగోలేదని చక్కని ఇళ్ళను పాడుచేసుకోవడం, జాతకాలు కలవలేదని మంచి సంబంధాలు వదులుకోవడం ఇదే కదండీ ఇప్పుడు మనం సాధించిన విజ్ఞానం..." మళ్ళీ ఆవేశపడ్డాడు రవి.

"కూల్‌డౌన్... మై బాయ్ కూల్‌డౌన్... నీలో ప్రజల క్షేమం పట్ల మంచి తపన ఉన్నది. ఆర్తి ఉన్నది. దాన్ని అణగనీయకు. మంచి రచనలు చెయ్యి. దాని ద్వారా ప్రజలను మేల్కొలుపు. వారిని జాగృతం చెయ్యి. పెద్దలు చెప్పినట్లు కత్తి కన్నా కలం గొప్పది..."

"సాహిత్యం ద్వారా ప్రజలు మారుతారంటారా...?"

తప్పక మార్పు వస్తుంది. స్త్రీల విషయమే చూడు... అప్పుడు ఆడువారికి చదువెందుకు... అనేవారు. మూర్ఖ భావాలతో మూలన కూర్చోపెట్టేవారు. ఇప్పుడు...? ఇంకా వెట్టిచాకిరీలూ, బానిసత్వమూ అవన్నీ పోలేదా...? సత్ సాహిత్యం తప్పకుండా సమాజానికి మేలు చేస్తుంది. అసలు ఆ మాటలోనే ఉన్నది కదయ్యా దాని ఔన్నత్యమంతా... బెస్టాఫ్ లక్... రవీ, శివా... మనం తప్పక మళ్ళీ ఒకసారి కలుద్దాం. చాలా సమయమయింది, వెళ్ళివస్తాను" అన్నారు ఆయన లేస్తూ, రవి తలమీద చెయ్యివేసి ఆశీర్వదిస్తున్నట్లుగా.

"కృతజ్ఞతలు సార్... చాలా మంచి విషయాలూ, ఇంకా మంచి సలహా కూడా చెప్పారు. ధన్యవాదాలు.." మనస్ఫూర్తిగా ఆయనకు నమస్కారం చేశారు రవి, హరి. ■